www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 8 ఏప్రిల్ 2025
5
చిత్తూరు

# డిస్టెన్స్ ఎడ్యుకేషన్ పరీక్షా కేంద్రం తనిఖీ

**ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్:** స్థానిక పీవికెయన్ డిగ్రీ కళాశాల్లో నిర్వహిస్తున్న ఎస్వీయూ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ పరీక్ష కేంద్రాన్ని ఎస్వి యూనివర్సిటీ అధికారులు సోమవారం తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వి యూనివర్సిటీ అధికారులు ప్రొఫెసర్ వి రమేష్ బాబు, డైరెక్టర్ ఎస్వీ యూనివర్సిటీ ప్రొఫెసర్ వి రవినాయుడు, ప్రిన్సిపల్ జీవన, డాక్టర్ పి జీవనజ్యోతి పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఎస్వీ యూనివర్సిటీ అధికారులు

# అక్రమ క్వారీని అరికట్టండి

## కలెక్టరును ఆశ్రయించిన బాధితులు

కలెక్టర్‌ను ఆశ్రయించిన బాధితులు

**ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్:** తమ పొలంలో అక్రమంగా క్వారీ నడుపుతూ ప్రశ్నించిన తమపై దౌర్జన్యం చేస్తున్నారంటూ ఎస్ఆర్‌పురం మండలం కటికపల్లి గ్రామ పంచాయతీ, పులిగుండ్ల పల్లి గ్రామానికి చెందిన గిరిబాబు, అమరావతి, లక్ష్మయ్య నాయుడు సోమవారం కలెక్టర్‌ను ఆశ్రయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1992 లో నాటి ప్రభుత్వం సర్వే నంబర్ 165 బార్ ఒకటి 165 బార్ రెండు దుర్గారాజపురం పద్మాపురం గ్రామ సరిహద్దులో పద్మాపురం రెవన్యూ లెక్క దాఖల్లో తమ సాగులో ఉన్న భూమిని డీకేటి పట్టా ఇచ్చారన్నారు. తమ భూమిలో క్వారీ నిర్వహణ కోసం మైండ్స్ అండ్ జియాలజీ శాఖవారికి దరఖాస్తు చేసుకున్నారని, అయితే చిత్తూరుకు చెందిన గ్రానైట్ వ్యాపారి శేఖర్ బాబు అధికార అండతో తమ పొలంలో అక్రమంగా యంత్రాలు ఏర్పాటు చేసి గ్రానైట్ తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంపై స్థానిక తహశీల్దారు, మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు కోర్టును ఆశ్రయించినట్లు చెప్పారు. కోర్టులో కేసు నడుస్తున్నప్పటికీ తమ పొలంలో గ్రానైట్ తరలింపు ఆపకపోవడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ మేరకు కలెక్టరు సుమిత్‌కుమార్‌కు వినతి పత్రం అందించారు.

### ఇంటి పట్టాలు సదరన్ సర్టిఫికెట్ మంజూరు చేయండి

సదరం సర్టిఫికేట్ ఇవ్వాలని కోరుతున్న విభిన్న ప్రతిభా వంతురాలు నందిని.

మాకు ఇళ్లు లేవు..ఇళ్ల స్థలాలు లేవు..ఇంటి పట్టాలు మంజూరు చేసి ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయా లి. సదరన్ సర్టిఫికెట్‌తో పాటు గా వికలాంగుల పింఛన్ మంజూరు చేయండి..

**ప్రభుత్వ పైకం ఇవ్వలేదు..**

పూల సాగు చేసుకున్నాం.. ప్రభుత్వం మంజూరు చేసిన పైకం ఇంతవరకు ఇవ్వలేదు.. గతంతో పిజిఆర్ఎస్ లో అర్జీలు అందించాం.. కలెక్టర్ స్పందించి సమస్యలు పరిష్కరించాలి..

**జిడి నెల్లూరు, వెదురుకుప్పం మండలాల ప్రజలు**

**సదరం సర్టిఫికేట్ ఇవ్వడం లేదు**

వికలాంగురాలిని.. సదరన్ సర్టిఫికేట్ కోసం గతంలో బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాం..ఇంతవరకు సదరన్ సర్టిఫికెట్ రాలేదు..నాకు అమ్మ నాన్నా లేరు..నాకు వికలాంగుల పింఛన్ మంజూరు చేయండి..

**- నందిని, యదమరి మండలం, కినాటం పల్లి పంచాయతీ, షికారీ కాలని (ఎస్టీ కాలనీ).**

### ఇంటి పట్టాలు మంజూరు చేయండి

గంగాధర్ నెల్లూరు మండలం, వెంకటాపురం పంచాయతీ, మిట్ట కొత్తూరు ఎస్టీ కాలని కి చెందిన 14 మందికి ఇప్పటి వరకు ప్రభుత్వం ఇంటి పట్టాలు కాని, ఇండ్లు మంజూరు చేయలేదు.. గత కొన్ని సంవత్సరాలుగా పూరి గుడిసెల్లోనే ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ జీవిస్తున్నాం.. దయచేసి ఇంటి పట్టాలు మంజూరు చేసి ప్రభుత్వం ద్వారా ఇండ్లు నిర్మించి ఇవ్వాలి..

**ఉద్యానశాఖ బిల్లులు అందడం లేదు**

నేను పూల సాగు చేశాను.. మండల ఉద్యాన శాఖ అధికారికి పూల విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసిన బిల్స్ ఇచ్చాం.. ఇంత వరకు డబ్బులు రాలేదు.. మండల ఉద్యాన శాఖ అధికారి వద్దకు వెళితే కొత్తగా పూల మొక్కలు పెడితే తర్వాత బిల్స్ ఇస్తామని తెలిపారు. అయినా డబ్బులు ఇవ్వలేదు..

**- వై.సుబ్బమ్మ, కార్వేటినగరం మండలం, కేశవకుప్పం ఎస్టీ కాలనీ.**

### న్యాయం చేయండి..

పెనుమూరు మండలం కంబాల చేను గ్రామ రెవెన్యూ లెక్క దాఖల సర్వే నెం:902 లో 1.78 సెంట్లు రాస్తా, సర్వే నెం:985 లో 44 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని, సదరు భూమిని గ్రామంలోని ఇతరులు ముళ్ల కంచే వేసి ఆక్రమించుకుని విక్రయింపులు జరుపుతు న్నారని, గ్రామస్తులు నిలదీయగా తమ పై దాడికి దిగుతున్నారని ముళ్ల కంచెలు తొలగించి న్యాయం చేయాలి..

ఎస్ఆర్‌పురం మండలం ఒడ్డుపల్లి గ్రామస్తులు, ఎంపిపిఎస్ స్కూల్ యాజమాన్య కమిటీ సభ్యులు తమ గ్రామంలో ఉన్న ఎంపిపి ఎస్ స్కూల్‌ను రీస్ట్రక్చరింగ్ ఆఫ్ స్కూల్ కింద 3, 4, 5 తరగతుల విద్యార్థులను కొత్తపల్లి మిట్ట మాదిరి స్కూలులో కలిపేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసిందని, తమ పిల్లలను ఆటోలో పంపేందుకు శ్రేయస్కరం కాదని, ఒడ్డుపల్లి ఎంపిపిఎస్ స్కూల్ లో 1 నుండి 5 వరకు తరగతులను కొనసాగించాలని కలెక్టర్‌ను కోరారు.

2008 లో గృహం నిర్మించుకున్నాను.. ప్రభుత్వం డి – ఫారం పట్టా మంజూరు చేసింది. నా ఇంటి వెనుక ఉన్న స్థలంలో ఇల్లు నిర్మించు కుంటున్న వారు నా ఇంటి పై దౌర్జన్యం చేస్తున్నారు ..బెదిరిస్తున్నారు.. న్యాయం చేయండి..

**వనజ, మహాసముద్రం గ్రామం ఎస్‌సి కాలనీ, బంగారుపాళెం మండలం.**

### కలెక్టర్ దృష్టికి పూతలపట్టు నియోజకవర్గ సమస్యలు

కలెక్టర్‌కు సమస్యలు తెలుపుతున్న ఎమ్మెల్యే మురళీమోహన్

**చిత్తూరు అర్బన్, బంగారుపాళెం:** జిల్లా సచివాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్ మానికి పూతల పట్టు ఎమ్మెల్యే కె మురళి మోహన్ విచ్చేసి నియోజక వర్గ సమస్యలు కలెక్టర్ సుమిత్ కుమార్ కు నేరుగా తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో భూ సమస్యలు ఉన్నాయని, ఇందులో భాగంగా తవణంపల్లి ఏ గొల్లపల్లి ఎస్‌సి కాలనీలో దాదాపు 50 సంవత్సరాల నుండి నివసిస్తున్న వారి గృహాలకు ప్రభుత్వ గుర్తింపు, ధృవీకరణ లేదని, ఈ పరిస్థితిలో వారి వారసులకు భవిష్యత్తులో గృహాల పై హక్కులను తర్జుమా చేసే సమయంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం భూ వివరాలు ఆన్ లైన్‌లో నమోదు చేస్తున్న తరుణంలో సదరు గ్రామస్తుల భూ వివరాలను ఆన్ లైన్ చేసి వారికి తోడ్పాటును అందించాలని కలెక్టర్‌కు వివరించారు. స్పెషల్ ఆఫీసర్‌ను నియమించి 20 నుండి 25 రోజులలో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటా మని కలెక్టర్ తెలిపారన్నారు. బంగారుపాలెం మండల కేంద్రంలో దాదాపు వెయ్యి కుటుంబాలు ఎస్‌సి వర్గానికి చెందిన వారు వున్నారని వారికి శ్మశాన వాటిక ఏర్పాటుకు భూమిని కేటాయించాలని కోరారు. శ్మశానానికి భూమి కొనుగోలుకు ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం త్వరలో గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాలలో 2 సెంట్లు అందించనుందని, ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం అందిస్తుందని తెలిపారు.

### పి జి ఆర్ ఎస్ కు 343 అర్జీలు

**చిత్తూరు అర్బన్:** పిజిఆర్ ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవా రం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా సచివాలయంలోని గ్రీవెన్స్ హాలులో కలెక్టర్ సుమిత్ కుమార్, డి ఆర్ ఓ మోహన్ కుమార్, చిత్తూరు ఆర్ డి ఓ శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ లు అనుపమ, విజయలక్ష్మి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి అధికారులు పని చేయాలని, ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ పరిష్కరించాలని ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేస్తామన్నారు. క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా రెవెన్యూకు సంబంధించి 296, పోలీస్ 10, పంచాయతీ రాజ్ 4, ఎండోమెంట్ 1, డిఆర్‌డిఏ 22, డిసిహెచ్ ఎస్ 1, మున్సిపల్ కమిషనర్ చిత్తూరు 2, డీఎస్ఓ 4, విద్యుత్ శాఖ 2, డిస్టిక్ వాటర్ రిసోర్సెస్ ఆఫీసర్ 1, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను కలెక్టర్, డి ఆర్ ఓ, ఆర్ డి ఓ, డిప్యూటీ కలెక్టర్లకు అందించారు.

# ఆహారపు అలవాట్లే వ్యాధులకు మూలం

- పురుషుల కంటే మహిళలకే హైపర్ టెన్షన్
- జిల్లా యూనిట్‌గా వ్యాధులపై స్క్రీనింగ్ ఫలితాలు



**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:** ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా ప్రభుత్వం జిల్లాను యూనిట్‌గా తీసుకొని ప్రజలకు వస్తున్న వ్యాధులపై స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి ఫలితాలు వెల్లిడించింది. గుండె, కిడ్నీ, శ్వాస సంబంధిత వ్యాధుల నుంచి డయాబెటిస్, కేన్సర్ వంటి రోగాల వరకు... ఏ ప్రాంతంలో ఎందుకు ఎక్కువ కేసులు నమోదవుతున్నాయనే దానిపై పరిశోధన చేసి ... సరికొత్త విషయాలు వెలుగులోకి తీసుకొచ్చింది. ఆయా జిల్లా ప్రజల ఆహారపు అలవాట్లు–జీవన విధానం వ్యాధులపై ఎక్కువ ప్రభావం చూపుతోందనే నిర్ధారణకు వచ్చారు. అనారోగ్యం బారిన పడ్డ తర్వాత వారికి చికిత్స అందించడం కన్నా... కొన్ని రకాల వ్యాధులు సంక్రమించ కుండా... ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని చాలావరకు నియంత్రించవచ్చు అనే అభిప్రాయం వ్యక్తం చేసింది.

**హైపర్ టెన్షన్**

రాష్ట్రంలోని 18 ఏళ్ల వయసు కన్నా ఎక్కువ ఉన్న 2.15 కోట్లు (మొత్తం జనాభాలో 52.43 శాతం మందికి స్క్రీనింగ్ చేస్తే అందులో 19.78 లక్షల మందికి (9.2 శాతం) హైపర్ టెన్షన్ నిర్ధారణ అయ్యింది. వీరిలో మగవారి కన్నా మహిళలే ఎక్కువగా హైపర్ టెన్షన్ ఎదుర్కొంటు న్నారు. 11,40,772 మంది మహిళలకు హైపర్ టెన్షన్ ఉంది. 8,37,927 మంది మగవాళ్లకు హైపర్ టెన్షన్ ఉంది. మరో 14.29 లక్షల మంది (71.92 శాతం ) అండర్ ఫాలో అప్ కేటగిరీలో ఉన్నారు. రాష్ట్రంలోని 18 ఏళ్ల వయసు కన్నా ఎక్కువ ఉన్న 2.15 కోట్ల (52.43 శాతం) మందిని పరీక్షించగా వారిలో 11.13 లక్షల మందికి అంటే జనాభాలో 5.1 శాతం మందికి డయాబెటిస్ ఉన్నట్టు తేలింది. డయాబెటిస్ మాత్రం మహిళలు కన్నా, మగవాళ్లకే ఎక్కువ.5,61,196 మంది మగవాళ్లకు డయాబెటిస్ ఉంది.5,52,767 మంది మహిళలకు డయాబెటిస్ ఉంది. మరో 8.76 లక్షల మంది (78.73శాతం ) అండర్ ఫాలో అప్ కేటగిరీలో ఉన్నారు. అంటే వీరంతా డయాబెటిస్ రిస్క్‌లో ఉన్నారు.

**చిత్తూరు జిల్లా విషయానికి వస్తే ..**

జీవన విధానం వల్ల వ్యాప్తి చెందే వ్యాధులు ఎక్కువగా కృష్ణా, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో నమోదవుతున్నాయి. హైపర్ టెన్షన్, డయాబెటిస్, తాగునీటిలో టాక్సిన్స్‌తో అనారోగ్యం బారిన పడ్డ వాళ్లు ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాలో ఎక్కువగా ఉన్నారు. పొగాకు ఇతర అలవాట్ల కారణంగా సర్వైకల్, బ్రెస్ట్, ఓరల్ క్యాన్సర్ రోగులు గుంటూరు, కృష్ణా, విశాఖపట్నం జిల్లాల్లో ఎక్కువ ఉన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల మరణాలు ఎక్కువగా కృష్ణా, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో చోటు చేసుకుంటున్నాయి. వ్యాధులపై స్క్రీనింగ్ పరీక్షల ద్వారా ఆహారపు అలవాట్ల ద్వారా ప్రజలకు వ్యాధులు సంక్రమిస్తున్నట్లు గుర్తించిన ప్రభుత్వం జూన్ మాసం నాటికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పూర్తి చేసి ప్రజా ఆరోగ్యంపై సమగ్ర నివేదికతో ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ దిశగా చర్యలు తీసుకోనుంది.

**జూన్ నాటికి స్క్రీనింగ్ పూర్తి**

ఈ ఏడాది జూన్ కల్లా రాష్ట్రంలో అందరికీ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి పూర్తి సమాచారాన్ని సేకరించడంతో పాటు ముందు జాగ్రత్త చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. ఈ మేరకు ఆహారపు అలవాట్లు, జీవన విధానం మార్చు కోవడం ద్వారా రోగాల బారిన పడే అవకాశాన్ని చాలావరకు తగ్గించుకోవచ్చని ప్రజలకు ఆహారపు అలవాట్లపై వైద్య ఆరోగ్యశాఖ, అంగన్‌వాడీ , ఆశా కార్యర్తల ద్వారా అవగాహన కల్పించనున్నారు.

# డిసిహెచ్ఎస్‌గా పద్మాంజలి

**ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్:** వైద్య ఆరోగ్యశాఖ సమన్వయ కర్త ( డిసిహెచ్ఎస్)గా పద్మాంజలి సోమవారం బాధ్యతలు స్వీరించారు. ఇన్‌ఛార్జి డిసిహెచ్ఎస్‌గా పని చేస్తున్న ప్రభావతి నుండి డిసిహెచ్ఎస్‌గా పద్మాంజలి పూర్తి బాధ్యత లు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్యశాఖ ద్వారా నడుస్తున్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్యం అందించనున్నట్లు చెప్పారు.

# 'ప్రజా ఫిర్యాదుల స్వీకరణ'కు 13 వినతులు



వినతులు స్వీకరిస్తున్న కమిషనర్ నరసింహ ప్రసాద్

**ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ :** నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీ ఆర్ఎస్) కార్యక్రమానికి 13 వినతులు వచ్చినట్లు నగర కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ తెలిపారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకున్నారు. అర్జీలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పింఛన్లు 7, ఇంజనీరింగ్ 4, రెవెన్యూ 2 చొప్పున మొత్తం 13 ఫిర్యాదులు అందాయని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్‌వో డా లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఏసీపీ నాగేంద్ర ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అందని ట్యాబులు

- జిల్లా అధికారులకు తల్లిదండ్రుల ఫిర్యాదు
- కలెక్టర్ ఆదేశాలతో అందిన ట్యాబులు

విచారిస్తున్న జిల్లా విద్యాధికారులు

**ప్రజాశక్తి -పుంగనూరు:** తమ పిల్లలకు ప్రధానోపాధ్యాయులు ట్యాబులు అందించలేదని విద్యార్థుల తల్లిదండ్రు లు కలెక్టరు, డీఈవోకు ఫిర్యాదు చేయడంతో స్పందించిన వారు సోమవారం ఆ పాఠశాలకు వచ్చి విచారించారు. దీంతో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మంజూరైన ట్యాబులను విద్యార్థులకు అందించారు. సాంకేతిక పరమైన విద్యను సులభ తరంగా నేర్పేందుకు గత వైసిపి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు ట్యాబులను పంపిణీ చేసింది. అందుకు భిన్నంగా పుంగనూరు మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపా ధ్యాయులు విద్యార్థులకు ట్యాబులను అందివ్వలేదు. 2023 ఏడాదిలో 192 విద్యార్థులకు ట్యాబులు మంజూరు అయ్యాయి. అయితే అప్పటి నుంచి ఇప్పటివరకు వారికి అందివ్వకుండా పాఠశాలలోనే ఆపివేశారు. అప్పటి విద్యార్థులు ఈ ఏడాది పదవ తరగతి కూడా పూర్తి చేసుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు ట్యాబులు ఇవ్వాలని పాఠశాల ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యా యులను ప్రశ్నించగా వారు నిర్లక్ష్య సమాధానం చెబుతుండేవారు. పాఠశాలలో ఉపాధ్యాయుల్లో వర్గాలుగా విడిపోయి విద్యార్థులపై వివక్ష చూపేవారని తల్లిదండ్రులు ఆరోపించారు. అంతే కాకుండా విద్యార్థుల చేత క్యారీలు కడిగించడం, పాదరక్షలు కుట్టించడం లాంటి పనులు కూడా చేయించేవారని వారు ఆరోపించారు. విద్య పూర్తవుతున్నా ట్యాబులు ఇవ్వలేదని విద్యార్థుల తల్లిదండ్రులు కలెక్టర్, డీఈవోలకు ఫిర్యాదు చేశారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలతో నోడల్ అధికారి సుధాకర్, పుంగనూరు ఎంఈఓలు చంద్రశేఖర్ రెడ్డి, రెడ్డన్న శెట్టి ఆధ్వర్యంలో పాఠశాలలో విచారణ చేపట్టారు. జిల్లా అధికారులు విచారణకు వస్తున్నారని విద్యార్థులు తల్లిదండ్రులకు తెలుసుకుని పాఠశాల వద్దకు అందరూ చేరు కున్నారు. ప్రధానోపాధ్యాయుడు వెంటనే ట్యాబులను విద్యార్థు లకు అందజేసి సంతకాలను తీసుకున్నారు. చదువుతున్న సమయంలో విద్యార్థులకు ట్యాబులు అందిస్తే చదువుకు ఆటంకం కలిగి పెడదారి పడతారని ఉద్దేశంతోనే విద్యార్థులకు ట్యాబులు అందివ్వలేదని పాఠశాల ప్రధానోపా ధ్యాయులు సుబ్రహ్మణ్యం తెలిపారు. 2023 ఏడాదికి గాను 192 టాబులు మంజూరు కాగా అప్పట్లో 30 ట్యాబులు విద్యార్థులకు అందించామని, మిగిలిన ట్యాబులు కూడా సోమవారం విద్యార్థు లు అందించి వారి వద్ద సంతకాలు తీసుకున్నామని తెలిపారు.

విద్యార్థులకు ట్యాబులు అందించిన ప్రధానోపాధ్యాయులు

# రేషన్ బియ్యం వాహనం పంపండి

## తహశీల్దారుకు గ్రామస్తుల వినతి

తహశీల్దారుకు వినపతిత్రం అందిస్తున్న ప్రజలు

**ప్రజాశక్తి - రామకుప్పం:** మండలంలోని ముద్దన పల్లి పంచాయతీ ఆవుల కుప్పం గ్రామానికి రేషన్ బియ్యం వాహనాన్ని పంపాలని స్థానికులు సోమవారం తహశీల్దారు కౌలేష్ కు వినతిపత్రం అందించారు. రేషన్ బియ్యం కోసం ముద్దనపల్లికి వెళ్లి రావాల్సి ఉందని పేర్కొన్నారు. గ్రామంలో సుమారు 175 లబ్ధిదారు లు ఉన్నార న్నారు. దీనిపై తగు చర్యలు తీసుకొని గ్రామానికి రేషన్ బియ్యం వాహనంపంపాలని కోరా రు. ఈ కార్యక్రమం లో ఆనందరెడ్డి, మునస్వామి, బాలాజీ, నాగరాజు పాల్గొన్నారు.

# వడదెబ్బపై అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్

**ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ :** వేసవి కాలం ప్రారంభం కావడంతో ఎండలు క్రమంగా పెరుగుతున్న సందర్భంగా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. వడదెబ్బ, వడగాల్పులపై ముందస్తు జాగ్రత్త చర్యల పోస్టర్‌ను కలెక్టర్, డిఆర్ ఓ కె మోహన్ కుమార్, డిఎంఅండ్‌హెచ్‌ఓ సుధారాణితో కలసి జిల్లా సచివాలయం లోని గ్రీవెన్స్ హాలులో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలం ప్రారంభమయ్యిందని ముందస్తు జాగ్రత్త చర్యలు పాటించాలని, 10 సంవత్సరాల లోపు పిల్లలు, వృద్ధులు, బాలింతలు, గర్భవతులు జాగ్రత్తగా ఉండాలన్నారు. వేసవిలో విద్యార్థులకు ఒంటి పూట బడులను నిర్వహిస్తున్నామన్నారు. మధ్యాహ్న సమయంలో విద్యార్థులు బయటకు వెళ్లకూడదని, ఇంటిలోనే ఉంటూ హోం వర్క్ చేసుకోవడం, నిద్రపోవడం వంటివి చేయాలని సూచించారు. ఎండలో బయటకు వెళ్లి ఆటలు ఆడటం వల్ల వడదెబ్బకు గురి అయ్యే ప్రమాదం ఉందన్నారు. వడదెబ్బకు గురైన వారికి ఎక్కువగా జ్వరం, తలనొప్పి, నీరసం, కళ్లు తిరగటం, విరోచనాలు, వాంతులు, నోరు ఆరిపోవుట, ఆపస్మారక స్థితిలోకి వెళు ్ళట, వంటి లక్షణాలు ఉంటాయన్నారు. వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే చల్లటి, నీడ ప్రదేశంలోకి తీసు కెళ్లాలని, మెలకువలో ఉంటే ఉప్పు కలిపిన మజ్జిగ లేదా ఓఆర్ఎస్ ద్రావణం తాగించాలన్నారు. ముఖాన్ని చల్లటి నీటితో కడగాలని, గాలి బాగా వచ్చే విదంగా ఫ్యాన్ కింద ఉంచాలన్నారు. 108కి కాల్ చేసి దగ్గర లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాలన్నారు. ఉదయం 11గం నుండి సాయంత్రం 4గం వరకు బయటకు అత్యవసరం అయితే తప్ప వెళ్లకూడదని, వెళ్లాల్సి వస్తే గొడుగు తీసుకెళ్లాలన్నారు. గంట గంటకు నీరు తాగాలని, ఇంటిలో కిటికీలు తెరచి ఉంచాలన్నారు. వదులుగా ఉన్న దుస్తులు మాత్రమే వాడాలన్నారు.

ఆరోగ్య దినోత్సవ సభలో మాట్లాడుతున్న లీగల్ సెల్ అథారిటీ జడ్జి భారతి

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవంపై అవగాహన

**ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా లీగల్ సెల్ అథారిటీ జడ్జ్ భారతి అధ్యక్షతన " ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పై' సోమవారం అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ ఈ సంవత్సరం 'ఆరోగ్యకరమైన ప్రారంభం, ఆశాజనక భవిష్యత్'అనే నినాదంతో ప్రజల ముందుకు వెళుతున్నామన్నారు. తల్లి, నవ జాతక శిశువులు, ఆరోగ్యకరమైన కుటుంబాలు – సమాజానికి పునాది అని, ఈ దిశగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అపోలో హెచ్‌ఓడి డాక్టర్ అశోక్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తల్లి, నవజాత శిశువుల మరణా లు నిర్మూలించడానికి మహిళల దీర్ఘకాలిక ఆరోగ్యం, శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇస్తున్నా మన్నారు. డాక్టర్ సుధారాణి మాట్లా డుతూ ఆరోగ్యకరమైన గర్భాలు, జననాలు, మెరుగైన ప్రసవానంతర ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడా నికి, గర్భం, ప్రసవం, ప్రసవా నంతర కాలానికి సంబంధించిన ఉపయోగకరమైన ఆరోగ్య సమాజాన్ని అందించటం, ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించుట ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకట్ ప్రసాద్, డాక్టర్ దివ్య, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ అనూష, డాక్టర్ అరుణ్ తేజ్ అర్బన్ పిహెచ్సి డాక్టర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాడి పశువులే పల్లెల సంపద

- వేసవిలో సంరక్షణ చర్యలు తీసుకోవాలి
- కాసులు రాలుస్తున్న కోడె దూడలు
- రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహం

**ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం :** గ్రామాలలో ప్రజలు పాడి పశుపోషణ, కోళ్లు, పొట్టేళ్ల ద్వారా వ్యవసాయంతో పాటు అధిక ఆదాయం పొందుతూ జీవనం సాగిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎస్ఆర్‌పురం మండలంలో దాదాపు 11వేల పాడి ఆవులు ఉన్నాయి. మండలంలో దాదాపు 4వేల కుటుంబాలు పాడి ఆవులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. పొట్టేళ్లు, నాటు కోళు పాడి ఆవులతోపాటు ఎక్కువగా పెంచడం వల్ల రైతులు అధిక ఆదాయం పొందుతున్నారు. ప్రభుత్వం సైతం పొట్టేళ్లు , నాటు కోళ్లపై ప్రత్యేక శ్రద్ధ చూపడం స్థానిక పశువైద్య అధికారులు పర్యవేక్షణలో రైతులకు ఆదాయం మెరుగ్గా వుంటోంది..

**పాడి రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహం**

గతంలో ఎన్నడూ లేని విధంగా ఎస్ఆర్‌పురం మండలంలో పశు పోషణ కోసం 119 మినీ గోకులాలను కొత్తగా ఏర్పడిన కూటమి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. పశువుల గడ్డి కోసం పాడి రైతుల ద్వారా 90 ఎకరాలకు 230 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం వీరికి గడ్డి పెంచుకునేందుకు దాదాపు 59 లక్షల రూపాయలను అందిస్తుందని పశువైద్యాధికారి తెలిపారు. పాడి రైతుల కోసం ఇంత పెద్ద ఎత్తున అందించడంతో రైతులు లాభాల బాట పడుతున్నారని తెలిపారు.

**కాసులు రాలుస్తున్న కోడె దూడలు**

గతంలో కోడె (మగ) దూడ పుడితే పుట్టిన రెండు మూడు రోజులకే వందకో.. రెండు వందల రూపాయలకో అమ్ముకునేవారు. ప్రస్తుతం సెమెన్ బ్యాంక్ వారు మేలు రకం దూడల ఉత్పత్తి కోసం మంచి సెమినార్‌నిర్మించడంతో దూడ పుట్టిన తర్వాత దూడలను కేజీల లెక్కన తూకం వేసి ఆరు నెలల నుండి సంవత్సరం దూడలను 18 వేల నుంచి 20వేల వరకు ప్రభుత్వం కొంటోంది. కోడె దూడలు కూడా రైతులకు కాసులు రాలుస్తుండడంతో రైతు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**యాజమాన్య పద్ధతులతో పాల దిగుబడి పెంపు**

పశువులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆవులు ఈనిన తర్వాత దూడకు దూడకు మధ్య కాలం తగ్గించి సకాలంలో సూలు ఇంజక్షన్ వేసి మంచి పోషణ ఇవ్వడం వల్ల ఎక్కువ దూడను పుట్టించొచ్చని, తద్వారా ఆదాయం పెరుగుతుందని, పాలు ఎక్కువ దిగుబడి వస్తుందని యాజమాన్యం పద్ధతిలో తప్పక పాటించాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు. గొర్రెలు, మేకలు పెంపకంలో డి వార్మింగ్ ఇవ్వడం వల్ల పుట్టే పిల్లల్లో అధిక బరువు పెరుగుతుందని తెలిపారు. తాము గ్రామీణ ప్రాంతాలలో పశువుల క్యాంపునకు వెళ్లినప్పుడు ఈ విషయంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

**బర్డ్ ఫ్లూపై జాగ్రత్తలు**

ఎస్ఆర్ పురం మండలంలో ఎక్కువగా పౌల్ట్రీ ఫారాలు ఉన్నాయని కోడి మాంసం తినడంపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని బాగా ఉడికించిన, ఆరోగ్యకరమైన కోడి మాంసాన్ని తీసుకోవాలని సూచించారు. వేసవిలో పశువులు కోళ్లకి ఎండ వేడి నుండి తట్టు కోవడానికి నీటి తొట్టెలు వాడుకోవాలని కోళ్ల ఫారాలలో ఎక్కువ కోళ్లు చనిపోతే రైతులు తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కోళ్లకు జబ్బులు ఉన్నాయా? లేదా అని పరీక్షించి జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళతామని తెలిపారు. ఈ విషయంపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

కోడె దూడలు కొంటున్న ప్రభుత్వ అధికారులు

### వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలి

వేసవి కాలంలో తీవ్రమైన ఎండల వల్ల పశువులు, గొర్రెలు, మేకలు అధిక తాపానికి గురై ఉత్పాదక శక్తి కోల్పోవడమే కాకుండా కొన్ని సందర్భాలలో మరణం కూడా సంభవించే అవకాశాలు ఉన్నాయి. వీలైనంతవరకు ఉదయం, సాయంత్రం మాత్రమే మేతకు బయటకు తీసుకువెళ్లాలి, పాకలు, కొట్టాలు, షెడ్డు చుట్టూ పక్కల నీడనిచ్చే చెట్లను పెంచాలి. వీలైనంత ఎక్కువగా పచ్చి మేత అందించాలి. దాణా తడిపి ఇవ్వడం వల్ల పశువులు, గొర్రెలు, మేకలు బలహీన పడకుండా తొందరగా అనారోగ్యానికి గురికాకుండా కాపాడవచ్చు. పశుగ్రాస వసతి ఉండే షెడ్లలో, పాకలలో మేపడమే మంచిది. పగటి సమయాలలో కొట్టాలు, షెడ్లకు గోనె సంచులు కట్టి తడపడం వల్ల కానీ, ఫ్యాన్లు ఫాగర్స్ ఏర్పరచుకొని ఉష్ణోగ్రతను తగ్గిం చి చల్లగా ఉండేటట్లు చూడా లి. ఖనిజాల వాన దాతు సుద్దలను పశువులు , గొర్రెలు, మేకలు నాకటానికి అందు బాటులో ఉంచడం వల్ల వడదెబ్బ బారిన పడకుండా కాపాడుకోవచ్చు. తగినంత పరిశుభ్రమైన చల్లని తాగునీరు అందుబాటులో ఉంచాలి. ప్రతి పశువుకు రోజుకు సుమారు 60 నుండి 70 లీటర్లు తాగునీరు అవసరం. పాకలు, కొట్టాలు లేని వారు చెట్ల నీడలో పశువులను ఉంచాలి..

**- డాక్టర్ శ్రీవిద్య, తయ్యూరు పశువైద్యాధికారి, ఎస్ఆర్ పురం .**

# ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

గంగాధర నెల్లూరులో

**ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా తూగుండ్రం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం సిబ్బంది, డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మౌనిక ప్రజల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపరువైజరు కృష్ణమ్మ, ఎంపీహెచ్ఈఓ రియాజ్, పీహెచ్ఎన్ శాంతి , ఆశా

బైరెడ్డిపల్లిలో

కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**బైరెడ్డిపల్లి:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా డాక్టర్ విజయ చందర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేషన్ సావిత్రి, సిహెచ్ఓ అనురాధ, సూపరు వైజర్లు గోపి, పుష్పలత, ల్యాబ్ టెక్నీషియన్ జిలాని, ఫార్మసిస్టు సారామతి, స్టాఫ్ నర్స్ లక్ష్మీ అరబ్ జాన్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

**ఎస్ఆర్ పురం :** మండల కేంద్రమైన ఆరిమాకులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎస్ఆర్ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్యంపై అవగాహనా సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ గౌరీ ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అనంతరం ప్రజలకు మజ్జిగ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది ఝాన్సీ, నరేష్, ఇర్మియ పాల్గొన్నారు.

**గుడిపల్లి:** మండలంలోని పిఈఎస్ ఆసుపత్రిలో నర్సింగ్ వైద్య కళాశాల విద్యార్థులు మాత, శిశు ఆరోగ్య సంరక్షణ, ప్రసూతి, నవజాత శిశు మరణాల నివారణపై అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి మెడికల్ సూపరింటెండెంటు డాక్టర్ సుబ్బారావు, నర్సింగ్ కాలేజ్ మున్సిపల్ అభిరామి, ప్రసూతి విభాగాధిపతి డాక్టర్ ప్రదీప్, వైస్ ప్రిన్సిపల్ డేనియల్ అరుణ్ కుమార్, నర్సింగ్

గుడిపల్లిలో

విద్యార్థులు పాల్గొన్నారు.

**సోమల:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సోమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జయసింహ, తదితరులు పాల్గొన్నారు.

**రొంపిచర్ల :** ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా రొంపిచర్ల ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్ర వైద్యులు దినేష్ కుమార్ నాయక్, వినయ్ మాట్లాడుతూ గర్భిణులు ప్రభుత్వాస్పత్రిలోనే వైద్యం చేయించు కోవాలని, ఆహార నియమాలు, పౌష్టికాహారం తీసుకోవడం, వ్యాయామం చేయడం లాంటి జాగ్రత్తలు తీసుకోవాలని

సోమలలో

చెప్పారు. గర్భిణులు ఆరోగ్యం, ప్రసవానంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి ఆరోగ్య సూత్రాలు పాటించాలని చెప్పారు. ప్రతిభ కనబరిచిన ఆశా కార్యకర్తలకు బహుమతులు అందించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రొంపిచర్ల లో

## మజ్జిగ పంపిణీ

**ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సోమవారం రెడ్ క్రాస్ జీడి నెల్లూరు మండల అధ్యక్షుడు పాపిరెడ్డి ఆధ్వర్యంలో కేశవరెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ ప్రసిడెంట్ శ్రీధర్ రెడ్డి ఆర్థిక సాయంతో సోమవారం మజ్జిగ పంపిణీ చేశారు. పెనుమూరు, గంగాధర నెల్లూరు, తూగుండ్రం, ఆరుమాకులపల్లి పీహెచ్‌సీలలో వెయ్యి మంది రోగులకు మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ చేశారు.

కంపోస్ట్‌యార్డును పరిశీలిస్తున్న కమిషనర్

## కంపోస్ట్ యార్డు పరిశీలన

**ప్రజాశక్తి-పలమనేరు:** పలమనేరు పురపాలక సంఘం పరిధిలోని గొబ్బిళ్ళ కోటూరు కంపోస్ట్ యార్డ్‌ను మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణారెడ్డి తన సిబ్బందితో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ కంపోస్ట్ యార్డులో ఘన వ్యర్థ, తడి వ్యర్థాల నిర్వహణను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. ఎఫ్ఎస్‌టిపి ప్లాంట్‌ను పర్యవేక్షించారు. , వీధి కుక్కలను పట్టుకొని వాటికి పునరుత్పత్తి కలుగకుండా స్టెరిలైజేషన్ సెంటర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎం ఖాదర్ మొహిద్దీన్, మునిసిపల్ మేనేజర్ స్నేహ ప్రియ, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాసులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కళాజాతా బృందం

## వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**ప్రజాశక్తి -బంగారుపాలెం:** వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని పంచాయతీ కార్యదర్శి మారియమ్మ అన్నారు. సోమవారం మండ లంలోని కోదల మడుగు ప్రాథమి కోన్నత పాఠశాలలో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్ర మం కళాజాత బృందం ద్వారా ప్రధానోపాధ్యాయులు రవీంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఇంటిలోని చెత్తను పారిశుద్ధ సిబ్బంది ద్వారా తడి పొడి చెత్తను వేరుచేయడం, ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించా లన్నారు. దోమల నివారణకు మురికి కాలువలను శుభ్రం చేయాలని కాలవల్లో మురుగు నీరు ఉన్న ప్రదేశం లో వృథా అయిన వేస్ట్ ఆయిల్‌ను వేయాలని వాటి వల్ల దోమలు నశిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. అనంతరం కళాజాతా బృందం పాటల రూపంలో పారిశుధ్యం పై పాటల పాడి విద్యార్థిని విద్యార్థులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాజాత బృందం రమణ, బాబు, వీరయ్య , గ్రామస్తులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కరించండి

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:** తొట్టంబేడు మండలంలో భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలని టిడిపి మండల అధ్యక్షులు గాలి మురళీనాయుడు అధికారులను కోరారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మురళి నాయుడు పాల్గొన్నారు. అక్రమ ఇసుక, గ్రావెల్ తవ్వకాలను అరికట్టాలని అధికారులను కోరారు. గ్రామాల్లో మంచినీటి సమస్యలను తీర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మధుసూదన్ రావు, ఎంపీడీవో సురేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ గుండె పోటుతో మృతి

**ప్రజాశక్తి -బంగారుపాళ్యం:** మాజీ ఎంపీటీసీ దేవేంద్ర గుండె పోటుతో మృతి చెందినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. మండలంలోని తుంబకుప్పం గ్రామానికి చెందిన దేవేంద్ర గతంలో ఎంపీటీసీగా విధులు నిర్వహిం చాడు. సోమవారం అకస్మాత్తుగా గుండె నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు గమనించి ఆస్పత్రికి తరలించారు. అంత లోపే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వైసిపి నాయకులు దేవేంద్ర మృతదేహాన్ని సందర్శిం చి నివాళు లర్పించారు.

మాజీ ఎంపీటీసీ దేవేంద్ర (ఫైల్ ఫోటో)

## భూత వాహనంపై కాశీ విశ్వేశ్వరుడు

**ప్రజాశక్తి - రామకుప్పం:** మండల కేంద్రంలో శ్రీ అన్నపూర్ణాంబ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం భూత వాహనంపై స్వామి దర్శనమిచ్చారు. ఉదయం కుంకుమార్చన కలశ స్థాపన హోమాలు నిర్వహించారు. టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ వారి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సంకీర్తనలు ఆలపించారు. సాయంత్రం ఆలయ మాడ వీధుల్లో స్వామి, అమ్మవాళ్లను విహరింపజేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కొబ్బరికాయలు కొట్టి మొక్కలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉభయ బ్రాహ్మణ సంఘం వారు వ్యవహరించారు.

## టీటీడీకి రూ.కోటి 30లక్షల విరాళం

**ప్రజాశక్తి -తిరుమల** టీటీడీ నిర్వహిస్తున్న వివిధ పథకాలకూ సోమవారం రూ.కోటి 30లక్షలు విరాళంగా అందింది. ఒడిశాకు చెందిన శివమ్ కాండేవ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.20 లక్షలు, ఎస్వీ గోసంరక్షణ ట్రస్టుకు రూ.20 లక్షలు, స్విమ్స్ ట్రస్టుకు రూ.20 లక్షలు, ఎస్వీ సర్వ శ్రేయాస్ ట్రస్టుకు రూ.10 లక్షలు, ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా అందించింది.అదే రాష్ట్రానికి చెందిన బాలభద్ర డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎస్వీ గోసంరక్షణ ట్రస్టుకు రూ.10 లక్షలు, ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా ఇచ్చింది. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో ఆ కంపెనీల ప్రతినిధి వై.రాఘవేంద్ర విశ్వకర్మ విరాళం డీడీలను అందజేశారు. బెంగుళూరుకు చెందిన బీఎంకే నగేష్ సోమవారం ఎస్వీ సర్వ శ్రేయాస్ ట్రస్టుకు రూ.30 లక్షలు విరాళంగా అందించారు. అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా విరాళం డీడీలను అందజేశారు.

## 12న తిరుమలలో తుంబురుతీర్థ ముక్కోటి

**ప్రజాశక్తి -తిరుమల** తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయానికి ఏడున్నర మైళ్ల దూరంలో వెలసివున్న శ్రీ తుంబురు తీర్థ ముక్కోటి ఉత్సవం ఏప్రిల్ 12న జరుగనుంది. తిరుమలలోని శేషగిరులలో 3 కోట్ల 50 లక్షల పుణ్యతీర్థాలు ఉన్నాయని ప్రతీతి. ప్రకతి సౌందర్యాల నడుమ నిర్వహించే తుంబురు తీర్థ ముక్కోటిని దర్శించి, స్నానమాచరించడం ఒక ప్రత్యేక అనుభూతిగా భక్తులు భావిస్తారు. ఈ ముక్కోటిలో టీటీడీ అధికారులు, అర్చకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొంటారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దు: ఎస్పి

**ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కారం లో అలసత్వం చేయకుండా పరిష్కరించాలని ఎస్పీ మణికంఠ చందోలు పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో 45 ఫిర్యాదులు ఎస్పీ స్వీకరిం చారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు నేరుగా ఎస్పిని, అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ ఇన్‌ఛార్జి అడ్మిన్ రాజశేఖర రాజు , డిటిసి డి

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పి

ఎస్పీ రాంబాబుని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు.

## గుర్తింపు కార్డులు పంపిణీ

**ప్రజాశక్తి -బంగారుపాళ్యం:** టిడిపి కార్యకర్తలకు గుర్తింపు కార్డులను పంపిణీ సోమవారం ఎమ్మెల్యే కార్యా లయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ మాట్లాడుతూ మండలంలోని టిడిపి సభ్యత్వం పొందిన ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ గుర్తింపు కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి బీమా వర్తిస్తుందని అనారోగ్యం బారిన పడినప్పుడు పార్టీ అండగా ఉండి ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి

గుర్తింపు కార్డులు అందిస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్

జనార్దన్ గౌడ్, క్లస్టర్ ఇన్‌ఛార్జి ధరణి నాయుడు, నాయకులు కొండూరు శివ సూరి నాయుడు, మనీ పాల్గొన్నారు,

## రాయితీ వ్యవసాయ పరికరాలు పంపిణీ

**ప్రజాశక్తి -సోమల:** మండల కేంద్రమైన సోమల రైతు సేవా కేంద్రం వద్ద సోమవారం వ్యవసాయ శాఖ సహాయ సంచారకులు శివకుమార్ ఆధ్వర్యంలో రాయితీపై వ్యవసాయ యంత్రాలు (స్ప్రేయర్లు కావాలని దరఖాస్తు చేసుకున్న రైతులకు పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ నూతన సాంకేతిక విధానంలో రైతులు వ్యవసాయం చేయడం ద్వారా సమయం, ఖర్చులు తగ్గుతాయని ప్రభుత్వం కూడా (స్ప్రేయర్లు ఇతర వ్యవసాయ పరికరాలను రాయితీపై అందిస్తోందని ఈ అవకాశాన్ని మండలంలోని అందరు రైతులు కూడా సద్వినియోగం చేసుకోవాలని

రాయితీ వ్యవసాయ పరికరాలు పంపిణీ చేస్తున్న వ్యవసాయ శాఖాధికారులు

కోరారు. కార్యక్రమంలో తహశీల్దారు బెన్ను రాజ్, ఎంపీడీవో నారాయణ, ఏవో సుధాకర్, రైతులు పాల్గొన్నారు.

## చిత్ర లేఖనం విద్యార్థులకు అభినందనలు

**ప్రజాశక్తి- కుప్పం రూరల్ :** కుప్పం మండలం కంగుంది గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుచరిత, చిత్రలేఖన ఉపాధ్యాయురాలు వాణి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం విజయవాడలో అఖిల భారత యువత, చిన్న పిల్లల చిత్ర లేఖన ప్రదర్శన పోటీలు నిర్వహిం చామని తెలిపారు. ఈ పోటీలలో తమ పాఠశాల తరపున పాల్గొన్న విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరచడం ఆనందంగా ఉందన్నారు. తమ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రేమ్ కుమార్, బి కేశవ, కావ్య, 8వ తరగతి చదువుతున్న యశ్వంత్

చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

కుమార్ లు స్వర్ణ పతకాలను సాధించగా, 6 వ తరగతి చదువుతున్న మాల్యశ్రీ, 7వ తరగతి చదువుతున్న అక్షయలు కాంస్య పతకాలను సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ అధ్యక్షులు, సభ్యులు, ఉపాధ్యాయాలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు

**ప్రజాశక్తి -సోమల:** సోమల మండలం పేటూ రు పంచాయతీ బసవ పల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి జగదీష్ ఆధ్వర్యంలో సోమవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రతిరోజు చల్లని నీటిని ప్రజలకు అందిస్తామని, పాదచారులు, వాహన చోదకులు గ్రామస్తులు చలివేంద్రంలో నీటిని తాగి దాహార్తి తీర్చుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డప్ప

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న పంచాయతీ కార్యదర్శి జగదీష్

నాయుడు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్రైం న్యూస్

## మహిళ ఆత్మహత్య

**ప్రజాశక్తి -పుంగనూరు:** అక్కకు ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వలేదని తీవ్ర మనస్తాపానికి గురై గ్రామ సమీపంలో ఓ మహిళ చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్తుల కథనం మేరకు.. మండలంలోని కొండ సముద్రం గ్రామం గంగులప్ప మేస్త్రి పని చేసి జీవనం సాగిస్తున్నాడు. ఇతని భార్య కవిత (34) అక్క కర్ణాటకలోని తిరుమలరెడ్డిపల్లిలో వుంది. ఆమెకు డబ్బు అవసరమని తెలపడంతో వీరి వద్ద ఉన్న ఒక లక్షా70 వేల రూపాయలు ఇచ్చింది. ఈమె భర్త గంగులప్ప డబ్బులు ఇవ్వాలని అడగడంతో ఉన్న డబ్బులు అక్కకు ఇచ్చానని తెలిపింది. డబ్బులు తీసుకురావాలని చెప్పడంతో కవిత తన అక్క వద్దకు నాలుగు రోజుల క్రితం వెళ్లింది. శనివారం తిరిగి తమ ఇంటికి బయలుదేరింది. అయితే ఇంటికి రాకపోవడంతో భర్త , బంధువులు కలిసి ఆదివారం అన్నిచోట్లా చూశారు. సోమవారం ఉదయం గ్రామ సమీపంలోని కోల్ స్టోరేజ్ సమీపంలో ఉన్న చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెంది వుండడాన్ని గమనించి గ్రామస్తులు పోలీసులకు తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

మృతి చెందిన కన్నయ్య

**ప్రజాశక్తి -బంగారుపాలెం:** ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్ఐ ప్రసాద్ కథనం మేరకు.. నల్లగాంపల్లి గ్రామం వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని నల్లగాంపల్లి పంచాయతీ మల్లేశ్వరానికి చెందిన కన్నయ్య కుమారుడు గంగయ్య (44) తీవ్రంగా గాయపడ్డాడు. బంగారుపాలెం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స తీసుకుని మెరుగైన చికిత్స కోసం రాణిపేట సిఎంసికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతుండగా పరిస్థితి విషమించి మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## రైలు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**ప్రజాశక్తి- కుప్పం రూరల్ :** కుప్పం-బిసానత్తం రైల్వే స్టేషన్‌ల మధ్య పట్టాల పక్కన గుర్తు తెలియని వ్యక్తి మృత దేహాన్ని స్థానికులు గుర్తించి, సమాచారాన్ని కుప్పం రైల్వే పోలీసులకు అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రాథమిక విచారణ చేపట్టి, అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరణించిన వ్యక్తికి 25 నుండి 30 సంవత్సరాల వయస్సు మధ్య ఉంటుందని, రైలు నుండి కింద పడి తలకు తీవ్ర గాయాలు కావడంతో వ్యక్తి మరణించి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడు ఎలిఫెంట్ గ్రే కలర్ ఫుల్ షర్టు, నీలిరంగు జీన్స్ ప్యాంటు ధరించి ఉన్నారని, వివరాలు తెలిసిన వారు రైల్వే పోలీసులను సంప్రదించాలని సూచించారు.

## కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజ

**ప్రజాశక్తి-కుప్పం టౌన్ :** కుప్పం పట్టణం మోడ్రెన్ కాలనీలో మాజీ సైనిక ఉద్యోగుల కమ్యూనిటీ భవన నిర్మాణ పనులను మాజీ సైనిక ఉద్యోగుల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు రవిచంద్ర ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ సైనిక ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు రామమూర్తి, ప్రధాన కార్యదర్శి దేవరాజు భూమి పూజ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గం లోని మాజీ సైనిక ఉద్యోగులు కమ్యూనిటీ భవనం కోసం కొన్ని సంవత్సరాల నుండి వేచి చూస్తున్నట్లు తెలిపారు. గత సార్వత్రిక ఎన్నికల సమయంలో తమ సమస్యను ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ తోపాటు స్థానిక టిడిపి నాయకుల దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. ఈ విషయమై స్పందించిన నాయకులు టిడిపి అధికారం చేపడితే కమ్యూనిటీ భవన నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం టిడిపి అధికారం చేపట్టి సంవత్సర కాలం ముగియక ముందే మాజీ సైనిక ఉద్యోగుల కమ్యూనిటీ భవన నిర్మాణానికి స్థలం కేటాయించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో నేడు కమ్యూనిటీ భవన నిర్మాణ పనులు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనిక ఉద్యోగుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మృత శిశువుకు జన్మనిచ్చిన బాలిక

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:**

ఓ బాలిక మృత శిశువుకు జన్మనిచ్చిన సంఘటన సోమవారం ఆలస్యంగా వెలుగు చూసింది. బుచ్చినాయుడు కండ్రిగ మండలం పదోమైలుకు సమీపంలోని తహా నగర్ కు చెందిన 17ఏళ్ల బాలికకు ఏడాది క్రితం వివాహమైంది. ఈ నేపథ్యంలో ఆమె గర్భం దాల్చడంతో మొదటి కాన్పు నిమిత్తం ఆదివారం ఉదయం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే కాన్పు కష్టతరం కావడంతో వైద్యులు తిరుపతికి రెఫర్ చేశారు. 108 అంబులెన్సు ఆసుపత్రికి చేరే లోపు బాలిక ఏరియా ఆసుపత్రిలోనే మృత శిశువు(మగబిడ్డ)కు జన్మనిచ్చింది. శిశువుకు కొన ఊపిరి ఉంటుందన్న అనుమానంతో 108లో తిరుపతి రుయాకు తరలించే ప్రయత్నం చేసినా లాభం లేకుండా పోయింది.

## తాటిపర్తికి పరామర్శ

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి :**

మాజీ ఎమ్మెల్యే, వైసీపీ సీనియర్ నేత తాటిపర్తి చెంచిరెడ్డిని, మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సోమవారం పరామర్శించారు. చెంచురెడ్డి అనారోగ్యం, వృద్ధ్యాప్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ సందర్భంగా ఆయనను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని పార్టీ క్రియాశీలక కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, శ్రీవారి సురేష్, పీఎం చంద్ర, ముని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళ ఒక పారిశ్రామికవేత్త కావాలి: ఎమ్మెల్యే

**ప్రజాశక్తి -యాదమరి:**

ప్రతి ఇంటి మహిళ పారిశ్రామిక వేత్తగా ఎదగాలన్నదే ప్రభుత్వం సంకల్పం అని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ అన్నారు. యాదమరి మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మరియు డిఆర్డిఏ ఆధ్వర్యంలో 'సంకల్పం' పథకం కింద మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూతలపట్టు శాసనసభ్యులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ శిక్షణలో భాగంగా మహిళలకు 'మగ్గం వర్క్' పై ప్రత్యేకంగా శిక్షణ అందించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి సుమారు 200 మందికి పైగా మహిళలు హాజరై, శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "ఈ కాలంలో మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా పారిశ్రామిక రంగాల్లో కూడా తమదైన ముద్ర వేయాలన్నారు. ప్రతి ఇంటి మహిళ ఒక పారిశ్రామికవేత్తగా ఎదగాలన్నదే ప్రభుత్వ సంకల్పం అని ఆయన పేర్కొన్నారు. టైలరింగ్, మగ్గం వర్క్ వంటి కళలు మాత్రమే కాకుండా వాటిని ఆధునిక మార్కెట్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేసుకుంటూ స్వయం ఉపాధిని సృష్టించుకోవాలని చెప్పారు. ముఖ్యంగా బొటెక్ తయారీ, డిజైనర్ దుస్తులు తయారీ వంటి అంశాల్లో మహిళలు తమ ప్రతిభను ప్రదర్శించగలరని ఆయన చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న శిక్షణలు, పథకాలు అందిపుచ్చుకుంటే నేర్చుకున్న విద్య, నైపుణ్యాన్ని వృత్తిగా మార్చుకుంటే లక్షల రూపాయల

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీమోహన్

ఆదాయం పొందగలిగే అవకాశం ఉంది" అని అన్నారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ఈ తరహా శిక్షణలు ఎంతగానో అవసరమని ఆయన పేర్కొన్నారు. మహిళలు తమ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుని మహిళల కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో యాదమరి మండల టిడిపి అధ్యక్షులు మురార్జీ యాదవ్, జనసేన యాదమరి మండల అధ్యక్షులు కుమార్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ రబ్బీ, క్లస్టర్ ఇంఛార్జ్ - 1 చిత్ర నాయుడు, క్లస్టర్ ఇంఛార్జ్ -2 చిట్టి నాయుడు, చిత్తూరు జిల్లా అధికార ప్రతినిధి అమరనాథ్ నాయుడు, బీసీ సెల్‌అధ్యక్షులు గోపి, యాదమరి గ్రామ కమిటీ అధ్యక్షులు నాగరాజు, యాదమరి టిడిపి నాయకులు రవి, పిడి శ్రీదేవి, డిపిఎం మధు, ఎంఆర్వో పార్థసారధి, ఎండివో వేణు, ఎంఈవో రుక్మిణీ, ఎపిఎం ఈశ్వరీ, సీసీలు మంజుల, మలీశ్వరీ, లక్ష్మీపతి, వెంకటేష్, అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

# వేములో నూతన ఒరవడికి శ్రీకారం

కళాశాల ఛైర్మన్ చంద్రశేఖర నాయుడు

**ప్రజాశక్తి-పూతలపట్టు:** వేము ఇంజనీరింగ్ కళాశాలలో నూతన ఒరవడి మొదలు కానుందని కళాశాల ఛైర్మన్ చంద్రశేఖర్ నాయుడు అన్నారు. సోమవారం కళాశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సూచనలతో ఏఐసిటిఈ సహకారంతో ఐడియా ల్యాబ్ ను త్వరలో ప్రారంభించనున్నట్టు ఆయన వివరించారు. దీని ద్వారా వినూత్న ఆలోచన కలిగిన యువత స్వయంగా అభివృద్ధి పథంలో పయనించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇందుకోసం ఇండియాలో మొత్తం 15 ఇంజనీరింగ్ కళాశాలలను కళాశాలలను ఎంపిక చేయగా ఇందులో వేము ఇంజనీరింగ్ కళాశాల ఉండడం హర్షణీయమన్నారు. రూ 90 లక్షల విలువగల యంత్రాలను అందుబాటులో ఉంచనున్నట్టు చెప్పారు. నూతన ఒరవడితో వచ్చే విద్యార్థులకు కళాశాలలోనే ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు. పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి చెందడానికి యువతకు ఇదో చక్కని అవకాశం అని పేర్కొన్నారు. నూతన ఆలోచనలతో రూపొందించిన తమ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం ద్వారా నడుస్తున్న అహ్మదాబాదు ఈ డి ఐ ఐ ద్వారా పాలు పంచుకోవచ్చు అని తెలిపారు. మూడు సంవత్సరాల పాటు ఈ ప్రక్రియ ఉంటుందన్నారు.

**వాతావరణ కాలుష్యానికి చెక్**

ప్రస్తుతం డీజిల్ పెట్రోల్ వాహనాల ద్వారా నడుస్తున్న వాహనాలతో అనేక ప్రమాదాలు తరుము కొస్తున్నాయి. ఈ తరుణంలో విద్యుత్ వాహనాల వినియోగం ఎంతో ఉపయోగకరమని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భావిస్తు న్నాయి. అందుకనుగుణంగా బెంగళూరు నగరంలోని టెకనాల్ కంపెనీ ద్వారా ఒప్పందం చేసుకున్నారు. పెట్రోల్ డీజిల్ వాహనాలను విద్యుత్ వాహనాలుగా మార్చేందుకు తమ విద్యార్థుల ద్వారా రూపకల్పనకు శ్రీకారం చుడుతున్నామని వివరించారు. ఇందుకోసం ఇప్పటికే 20 మంది విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్టు తెలిపారు. ఈనెల చివరిలోగా రెండు ఆటో లను ప్రారంభించనున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తే పదివేల ఆటోలను వాహనాలుగా తయారు చేయడానికి సిద్ధంగా ఉన్నట్టు చెప్పుకొచ్చారు. కళాశాల ముందు వాహనాలకు ఛార్జింగ్ పాయింట్ కూడా ఏర్పాటు చేయనున్నామని అన్నారు.

**విద్యార్థులకు నాణ్యమైన విద్య**

గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో భాగంగా ఇంజనీరింగ్ కళాశాల తో పాటు డిఫార్మసీ, బీఫార్మసీ కళాశాలను కూడా ప్రారంభించనున్నామని కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ కిలారి తెలిపారు. ఇప్పటికే రూ. 6 కోట్లతో నూతన భవనం కూడా అందుబాటులో ఉందన్నారు. గ్రామీణ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.